ప్రజాశక్తి
శుక్రవారం 3 జనవరి 2025 5
శ్రీ సత్యసాయి

కక్షపూరిత రాజకీయాలు సరికాదు

◆ అధికారం శాశ్వతం కాదని గుర్తించాలి

◆ వైసిపి జిల్లా అధ్యక్షురాలు ఉషశ్రీ చరణ్

న్యాయవాదులతో కేసు వివరాలను తెలుసుకుంటున్న ఉష శ్రీ చరణ్

ప్రజాశక్తి-హిందూపురం

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి కక్షపూరిత రాజకీయాలు కొనసాగుతున్నాయని శ్రీ సత్యసాయి జిల్లా వైసిపి అధ్యక్షురాలు ఉషశ్రీ చరణ్ ఆరోపించారు. ఇటీవల చిలమత్తూరు మండల తెలుగుదేశం పార్టీ కన్వీనర్ రంగారెడ్డిపై దాడి కేసులో నిందితునిగా సబ్ జైలులో ఉన్న వైసిపి నాయకులను హిందూపురం నియోజకవర్గ నాయకుడు వేణు రెడ్డితో కలిసి పరామర్శించారు. అనంతరం ఆమె మీడియాతో మాట్లాడారు. ప్రభుత్వాన్ని ప్రశ్నించిన వారందరినీ ఉద్దేశపూర్వకంగా కూటమి ప్రభుత్వం అక్రమ కేసులు బనాయించి జైలులో పెడుతోందని విమర్శించారు. ఎన్నికల సమయంలో టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని, అప్పుడు మీ సంగతి చూస్తామంటూ హెచ్చరించిన టిడిపి వర్గీయులు అదే తరహాలో కుట్రలు చేస్తూ వైసిపి నాయకులపై ఉద్దేశ పూర్వకంగా అక్రమ కేసు బనాయించారని పేర్కొన్నారు. ఇటీవల రొద్దంలో కూడా వైసిపి సామాజిక కార్యకర్త ప్రభుత్వాన్ని ప్రశ్నించారన్న ఉద్దేశంతో అక్రమ కేసు బనాయించి జైలు పాలు చేశారన్నారు. గత వైసిపి ప్రభుత్వంలో వైఎస్ జగన్మోహన్ రెడ్డి అన్ని వర్గాల సంక్షేమం కోసం కృషి చేశారన్నారు. కూటమి ప్రభుత్వం మాత్రం కక్ష సాధింపు చర్యలతో పాలన సాగిస్తోందన్నారు. వీటిపై ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, హిందూపురం ఎమ్మెల్యే బాలకృష్ణ జోక్యం చేసుకొని అక్రమ కేసులను నియంత్రించేలా చూడాలన్నారు. అక్రమ అరెస్టులను తాము ప్రజాస్వామ్యబద్ధంగా ఎదుర్కొంటామని తెలిపారు. అధికారం ఎప్పుడూ శాశ్వతం కాదన్న విషయాన్ని కూటమి ప్రభుత్వం తెలుసుకోవాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో కురుబ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎస్ఎ.శివ, వైసిపి మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు నాగమణి, వాణిజ్య విభాగం జిల్లా అధ్యక్షులు మహేష్ గౌడ్, నాయకులు రాము, ధనుంజయ రెడ్డి, పలువురు కౌన్సిలర్లు ఉన్నారు.

హామీలు అమలు చేయండి

సోమందేపల్లి : కూటమి ప్రభుత్వం ఎన్నికల హామీలను అమలుచేసి మాట నిలబెట్టుకోవాలని వైసిపి జిల్లా అధ్యక్షురాలు, మాజీ మంత్రి ఉషశ్రీ హితవు పలికారు. ఆమె గురువారం పార్టీ శ్రేణులతో కలిసి మండలంలోని మాగేచెరువు పంచాయతీ రంగేపల్లి గ్రామంలో 'గుడ్ మార్నింగ్' కార్యక్రమం చేపట్టారు. ఆమె మాట్లాడుతూ పెనుకొండ నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో పర్యటిస్తున్నానని, ప్రతి గ్రామంలో రైతులు, విద్యార్థుల తల్లిదండ్రులు, డ్వాక్రా మహిళలు, తదితర వర్గాల ప్రజలు కూటమి ప్రభుత్వం పట్ల అప్పుడే విసుగు చెందారన్నారు. ఆమె వెంట మండల కన్వీనర్ గజేంద్ర, టౌన్ కన్వీనర్ గోవిందమ్మ గారి శ్రీనివాసులు, నాయకులు రమాకాంత్‌రెడ్డి, జడ్పిటిసి డిసి.అశోక్, వైస్ ఎంపిపి వెంకటనారాయణరెడ్డి, అంజినాయక్, కార్యకర్తలు ఉన్నారు.

పేరుకే ఓడీఓపీ..!

◆ వేరుశనగ రైతుకు దక్కని భరోసా

◆ ప్రత్యేక ప్రయోజనాలు శూన్యం

◆ వేరుశనగ అమ్మకానికి మార్కెట్ కరువు

ఓడీఓపీ (వన్ డిస్ట్రిక్ట్ వన్ ప్రొడక్టు) కింద అనంతపురం జిల్లాలో వేరుశనగ పంటను ఎంపిక చేశారు. ఎంపిక వరకు బాగానే ఉన్నా దీని వల్ల వేరుశనగ సాగు చేసే రైతుకు ఏ మేరకు ప్రయోజనం చేకూరిందన్నది ప్రశ్నార్థకంగానే ఉంది. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన ఈ విధానం వలన ఇప్పటి వరకు అదనపు ప్రయోజనం పెద్దగా లేదన్న విమర్శలు వ్యక్తమవుతున్నాయి. రైతుకు అందుతున్న ప్రత్యేక రాయితీలుండటం లేదు...గిట్టుబాటు ధరకు కల్పిస్తున్న అదనపు సౌకర్యాలూ లేవు.

ప్రజాశక్తి-అనంతపురం ప్రతినిధి

అనంతపురం జిల్లాలో అత్యధిక విస్తీర్ణంలో వేరుశనగ పంట సాగవుతుంది. విడిపోయిన అనంతపురం జిల్లాలో ఐదు లక్షల ఎకరాలకుపైగానే వేరుశనగ పంట సాధారణంగా సాగవుతుంది. ఇందులో అత్యధికం వర్షాధారంపైనే ఉంటుంది. ఇంత పెద్దఎత్తున ఈ పంటసాగవుతున్న నేపథ్యంలో ఒడిఒపి కింద దీనిని ఎంపిక చేశారు. ఈ రకంగా ఎంపిక చేసిన జిల్లాలో ఆ పంటల సాగుతోపాటు, ఉత్పత్తులకు అదనపు విలువ కల్పించడంపై ప్రత్యేక దృష్టి సారిస్తామని ప్రభుత్వం చెబుతోంది. ఇది 2022కు ముందే ప్రకటించారు. కొద్ది రోజులు దీనిపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఆ తరువాత దీని ఊసే కనిపించడం లేదు. రైతు పండించిన పంటకు అదనపు విలువ కల్పించడం, ఎగుమతులు జరిగే విధంగా ప్రోత్సహించి, రైతుకూ అదనపు ప్రయోజనం చేకూర్చడం ఒడిఒపి ప్రధాన లక్ష్యం. ఇప్పటి వరకు చూస్తే ఒకటి, రెండు స్వచ్ఛంద సంస్థలు మాత్రమే రైతుకు వాల్యు ఎడిషన్ చేసే కార్యక్రమాలు చేపడుతున్నాయి.

ఇప్పటికీ మార్కెట్ సౌకర్యం కరువు

పెద్దఎత్తున వేరుశనగ సాగయ్యే అనంతపురం జిల్లాలో స్థానికంగా వేరుశనగ మార్కెట్ లేదు. పంట పండితే రైతు కర్నాటకలోని బళ్లారి మార్కెట్‌కు తీసుకుపోవాలి. లేదా వ్యాపారులే వచ్చి పంటను కొనుగోలు చేయాల్సి ఉంది. ఇలా కొనుగోలు చేసే సమయంలో వ్యాపారులు చెప్పిందే ధరగా ఉంటోంది. రైతుకు మరో మార్గం లేక పంటను అమ్మేసుకోవాల్సి ఉంటోంది. వేరుశగ రైతులకు స్థానికంగా మార్కెట్ సౌకర్యం కల్పించడంలో మాత్రం ప్రభుత్వాల నిర్లక్ష్యం కొనసాగుతూనే ఉంది.

మద్దతు ధర కల్పిస్తేనే ప్రయోజనం

చంద్రశేఖర్‌రెడ్డి, ఎపి రైతు సంఘం జిల్లా కార్యదర్శి.

పాలకుల మాటలు కోటలు దాటుతున్నాయి. ఆచరణ మత్రం గడప దాటలేదు. పేరుకే ఓడీఓపీ ప్రకనలు చేస్తున్నారు. అందుకు అనుగుణమైన చర్యలు తీసుకోవడం లేదు. కనీసం ఇప్పటి వరకు మార్కెట్ సౌకర్యం కూడా స్థానికంగా లేదు. ఇప్పటికైనా ప్రభుత్వాలు చిత్తశుద్ధితో కృషి చేయాలి.

కార్యకర్తల సంక్షేమమే టిడిపి ధ్యేయం : ఎమ్మెల్యే

ప్రజాశక్తి-మడకశిర

దేశంలో ఏ రాజకీయ పార్టీకి లేని కార్యకర్తల బలం ఒక్క తెలుగుదేశం పార్టీకే ఉందని ఎమ్మెల్యే ఎంఎస్.రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, పార్టీ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాసమూర్తి తెలిపారు. పట్టణంలో గురువారం వారు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కార్యకర్తల సంక్షేమా నికి టిడిపి ఎప్పుడూ పెద్దపీట వేస్తుందన్నారు. గత అక్టోబర్ 26వ తేదీ ప్రారంభమైన పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం డిసెంబర్ 31తో ముగియాల్సి ఉన్నప్పటికీ ప్రజల నుంచి వస్తున్న ఆదరణ, అనూహ్య స్పందనతో మరో 15 రోజులు పొడిగించినట్లు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటి వరకూ రికార్డు స్థాయిలో దాదాపు కోటి మంది సభ్యత్వం తీసుకున్నారన్నారు. సభ్యత్వ నమోదు వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు.

వైసిపి నుంచి టిడిపిలో చేరిక

రొళ్ల మండలంలోని కాకి పంచాయతీకి చెందిన నాయకులు తిమ్మే గౌడ్, రాజు, సిద్దప్ప, విశ్రాంత టీచర్ శివలింగప్ప, పరమేశ్వర ఆధ్వర్యంలో వంద వైసిపి కుటుంబాలు టిడిపిలో చేరాయి. వారికి ఎమ్మెల్యే ఎంఎస్.రాజు, టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు గుండుమల తిప్పేస్వామి పసుపు కండువా వేసి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాస్ మూర్తి, కుంచితి వక్కలిగ రాష్ట్ర కన్వీనర్ పాండురంగప్ప, మండల కన్వీనర్ దాసిరెడ్డి, టిఎన్‌టియుసి రాష్ట్ర కార్యదర్శి బిఎస్ గురుమూర్తి, జిఎస్ యోగానంద్, సన్న తిమ్మప్ప, భరత్‌కుమార్, రవికుమార్, రామకృష్ణ, జికె.ఈరన్న, కృష్ణప్ప, మారుతిప్రసాద్ పాల్గొన్నారు.

విద్యార్థుల గ్రేడ్ పెంచాలి : ఎమ్మెల్యే

అగళి : విద్యార్థుల చదువు గ్రేడ్‌ని పెంచాలని ఎమ్మెల్యే ఎంఎస్.రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండమల తిప్పేస్వామి సూచించారు. స్థానిక ఆదర్శ పాఠశాలలో విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించారు. విద్యార్థులకు బోధన, తదితర అంశాలపై చర్చించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థులు సక్రమంగా పాఠశాలకు హాజరవడంతో పాటు చదువుపై దృష్టి పెట్టి బాగా చదువుకునేలా చూడాల్సిన బాధ్యత ఉపాధ్యాయులు, తల్లిదండ్రులపై ఉందని తెలిపారు. ఎమ్మెల్యే మూడు రోజుల క్రితం ఆదర్శ పాఠశాలను సందర్శించి పది, ఇంటర్ విద్యార్థులకు పరీక్షలు నిర్వహించారు. అందులో తక్కువ మార్కులు వచ్చిన విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని ఆదేశించారు. మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి మాట్లాడుతూ ప్రతి నెలా ఆదర్శ పాఠశాల ఉపాధ్యాయులతో సమావేశం ఏర్పాటు చేస్తామని, విద్యార్థుల గ్రేడ్ పెంచాలని సూచించారు. సమావేశంలో జడ్పిటిసి ఉమేష్, టిడిపి మండల కన్వీనర్ కుమార్‌స్వామి, నాయకులు రవికుమార్, తదితరులు పాల్గొన్నారు.

అగళి మోడల్ స్కూల్‌లో జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాజు

ప్రజాశక్తి క్యాలెండర్ ఆవిష్కరణ

అగళిలో ఎమ్మెల్యే ఎంఎస్.రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ప్రజాశక్తి క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజాశక్తి దినపత్రిక ప్రజలు, ప్రభుత్వానికి మధ్య వారధిగా పని చేస్తుందన్నారు. ప్రతిరోజూ జరిగే కార్యక్రమాలతో పాటు ప్రజల కష్టనష్టాలు, సమస్యలు, అన్యాయాలు, అక్రమాలను ఎత్తిచూపుతుందని కొనియాడారు. కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ కుమార్‌స్వామి, జడ్పిటిసి ఉమేష్, నాయకులు పాండురంగప్ప, రవికుమార్ పాల్గొన్నారు.

కూటమి ప్రభుత్వంలో రోడ్లకు మోక్షం : ఎమ్మెల్యే

ప్రజాశక్తి-చెన్నేకొత్తపల్లి

కొన్నేళ్లుగా అధ్వాన్నంగా ఉన్న రోడ్లకు కూటమి ప్రభుత్వంలో మోక్షం వచ్చిందని ఎమ్మెల్యే పరిటాల సునీత తెలిపారు. రామగిరి మండలంలోని ఎగువపల్లి(కొత్తగేరి) గ్రామంలో బస్టాండ్ సెంటర్ నుంచి కర్నాటక సరిహద్దు వరకు రూ. 30 లక్షలతో నిర్మించిన బిటి రోడ్డును గురువారం ఆమె పరిశీలించారు. ఈ రోడ్డు కొన్నేళ్లుగా అధ్వాన్నంగా ఉన్నా గత వైసిపి ప్రభుత్వంలో పట్టించుకోలేదన్నారు. తాను ఎమ్మెల్యేగా గెలిచిన అనతి కాలంలోనే రోడ్డు వేయిం చా రన్నారు. ప్రస్తుతం రోడ్డు పనులు పూర్తవడంతో ఆమె నాణ్యతను పరిశీలించారు. అలాగే వెంకటా పురం గ్రామంలో రూ. 60 లక్షలతో నిర్మిస్తున్న సీసీ రోడ్లను పరిశీలించి పనుల నాణ్యతలో రాజీ పడవద్దని కాంట్రాక్టర్లకు సూచించారు. కనగానపల్లి మండలంలోని నరసంపల్లి వ్యవసాయ క్షేత్రంలో ఆమె చీనీ, కొబ్బరి పంటలను పరిశీలించారు. దిగుబడి భారీగా రావడంతో హర్షం వ్యక్తం చేశారు. ఆమె మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నియోజకవర్గంలోని చాలా గ్రామాల్లో రోడ్లకు మోక్షం వచ్చిందన్నారు. గత ప్రభుత్వంలో గ్రామాల అభివృద్ధిని పూర్తిగా నిర్లక్ష్యం చేశారన్నారు. ప్రస్తుతం సిఎం చంద్రబాబు, డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ గ్రామాల అభివృద్ధికి తొలి ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు.

రోడ్డు పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే సునీత

న్యాయవాదుల డైరీ ఆవిష్కరణ

ప్రజాశక్తి-పెనుకొండ టౌన్

న్యాయవాదుల సమస్యల పరిష్కారం, సంక్షేమానికి కృషి చేస్తామని అఖిల భారత న్యాయవాదుల సంఘం జిల్లా ఉపాధ్యక్షులు, సీనియర్ న్యాయవాది ఎం.భాస్కర్‌రెడ్డి తెలిపారు. పట్టణంలోని బార్ అసోసియేషన్ కార్యాలయంలో గురువారం ఎం.భాస్కర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ లాయర్స్ డైరీ, క్యాలెండర్లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు శేషగిరిరావు, అబూబకర్, మల్లిరెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, శివారెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, విశ్వనాథ్, ఆసిఫ్, మదన్మోహన్‌రెడ్డి, నరేంద్రరెడ్డి, జూనియర్ న్యాయవాదులు, గుమస్తాలు పాల్గొన్నారు.

డైరీ, క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న న్యాయవాదులు

రాగి పంట సాగుపై అవగాహన

రాగి పంట సాగుపై రైతులకు అవగాహన కల్పిస్తున్న వ్యవసాయ అధికారులు

ప్రజాశక్తి-లేపాక్షి

మండలంలోని చోళసముద్రం రైతు సేవా కేంద్రం, కొండూరులో గురువారం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రాగి పంట సాగుపై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. మండల వ్యవసాయ అధికారిణి శ్రీలత మాట్లాడుతూ ప్రతి రైతు రాగి పంట సాగు చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం క్వింటా రూ. 4290 మద్దతు ధరతో కొనుగోలు చేస్తుందని తెలిపారు. రైతులు రాగి పంట సాగు చేయడం ద్వారా తక్కవ పెట్టుబడితో దిగుబడులు గణనీయంగా సాధించవచ్చు అన్నారు. రాగిని ఆహారంగా తీసుకోవడం వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు. రాగిలో యాజమాన్య పద్ధతులు, సస్యరక్షణ చర్యలు, తెగుళ్లు, నివారణ మందులు, తదితర అంశాలను వివరించారు. కార్యక్రమంలో ఎఇఒ పుష్పలత, రైతు సేవా కేంద్రం సిబ్బంది ముత్యాలప్ప, సుమియాబాను, రైతులు పాల్గొన్నారు.

యుటిఎఫ్ మోడల్ పేపర్లు పంపిణీ

ప్రజాశక్తి-రొద్దం

స్థానిక జడ్పీ హైస్కూల్‌లో గురువారం 68 మంది పదో తరగతి విద్యార్థులకు యుటిఎఫ్ రూపొందించిన మోడల్ పేపర్లను అందజేశారు. రిటైర్డ్ హెచ్ఎం ఆంజనేయులు, రిటైర్డ్ టీచర్ ఉమా దేవి దంపతుల కుమారుడు ఈ.పవన్‌కుమార్, మాజీ జడ్పీటీసీ ఈ.చిన్నప్పయ్య సౌజన్యంతో యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి జిసి.నరేష్‌కుమార్ మోడల్ పేపర్లను ఉచితంగా పంపిణీ చేశారు. నరేష్‌కుమార్ మాట్లాడుతూ యుటిఎఫ్ ఉపాధ్యాయ సమస్యలపైనే కాకుండా ప్రభుత్వ విద్యార్థుల శ్రేయస్సు కోసం పని చేస్తుందన్నారు. వంద రోజుల ప్రణాళికకు అనుకూలంగా మోడల్ పేపర్లను తయారు చేసి అందిస్తున్నామన్నారు. విద్యార్థులు వీటిని సద్వినియోగం చేసుకుని మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధిం చాలని సూచించారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ చిన్నప్పయ్య, హెచ్ఎం పద్మజ, యుటిఎఫ్ సీని యర్ నాయకులు నారాయణస్వామి, మండల అధ్యక్షులు సానిపల్లి గంగాధర్, ప్రధాన కార్యదర్శి కురుబ మారుతి, గౌరవాధ్యక్షులు రమేష్, ట్రెజరర్ ఎం.నరేష్, శేషాద్రి, ముత్యాలప్ప, రమేష్, వెంకటేషులు, నాగార్జున, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



పదో తరగతి యుటిఎఫ్ మోడల్ పేపర్లను చూపిస్తున్న విద్యార్థులు

5న రైల్వే సహాయ మంత్రి రాక

పై ఓవర్ బ్రిడ్జిని ప్రారంభించనున్న సోమన్న

ప్రజాశక్తి-పెనుకొండ టౌన్

రైల్వే సహాయ మంత్రి సోమన్న ఈ నెల 5వ తేదీ పెనుకొండలో పర్యటిస్తారని ఎంపి బికె. పార్థసారధి తెలిపారు. పట్టణంలోని తన వ్యక్తిగత కార్యాలయంలో గురువారం ఎంపి రైల్వే అధికారులతో సమావేశం నిర్వహించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ రైల్వే సహాయ మంత్రి పర్యటన వివరాలు తెలిపారు. పెనుకొండ సమీపంలో నూతనంగా దాదాపు రూ. 25 కోట్లతో నిర్మించిన రైల్వే పై ఓవర్ బ్రిడ్జిని ప్రారంభిస్తారని తెలిపారు. గేటు ఆంజనేయస్వామి గుడి వద్ద మరో ఫ్లైఓవర్ బ్రిడ్జి అవసరం ఉందని, దాన్ని ఏర్పాటు చేయాలని, సోమందేపల్లి మండలంలోని చాకర్లపల్లి వద్ద బ్రిడ్జి నిర్మాణ పనులను పరిశీలిస్తారన్నారు. అలాగే మరికొన్ని నిర్మాణాలపై రైల్వే స్టేషన్ మాస్టర్లను అడిగి అవి కూడా తొందర్లోనే పూర్తి చేస్తామన్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు పాల్గొన్నారు.

రైల్వే అధికారులతో సమావేశమైన ఎంపి పార్థసారధి

అమిత్‌షా రాజీనామా చేయాలని డిమాండ్

ప్రజాశక్తి-సోమందేపల్లి

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్. అంబేద్కర్‌పై పార్లమెంటులో అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా తక్షణమే మంత్రి పదవికి రాజీనామా చేసి ప్రజలకు బహిరంగ క్షమాపణ చెప్పాలని సిపిఎం, కెవిపిఎస్, ఎంఆర్‌పిఎస్ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం తహశీల్దార్ కార్యాలయంలో విఆర్‌ఒకి వినతిపత్రం ఇచ్చారు. వారు మాట్లాడుతూ ప్రపంచ దేశాలు సైతం అంబేద్కర్ మేధాశక్తిని గుర్తించి కొనియాడుతున్నాయన్నారు. అలాంటి మహోన్నత వ్యక్తిని కించపరిచేలా మాట్లాడడం తగదన్నారు. అమిత్‌షా వెంటనే తన వ్యాఖ్యలను ఉపసంహరించుకుని దేశ ప్రజలకు క్షమాపణ చెప్పి మంత్రి పదవికి రాజీనామా చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి రంగప్ప, రవి, కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు హనుమయ్య, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా నాయకులు నాగభూషణ, వ్యకాసం జిల్లా కమిటీ సభ్యులు బెస్త కిష్టప్ప, ఎమ్మార్పీఎస్ నాయకులు జికె.ప్రకాష్, చేనేత కార్మిక సంఘం మండల నాయకులు శీలా నారాయణస్వామి, కుమ్మర కిష్టప్ప పాల్గొన్నారు.

విఆర్‌ఒకు వినతి పత్రం ఇస్తున్న నాయకులు

వాణిజ్య సముదాయం... అసాంఘిక పనులకు నిలయం..!

◆ మూడేళ్ల క్రితం బహిరంగ వేలం

◆ ఇప్పటికీ భర్తీ కాని గదులు

◆ అధికారులు, పాలకవర్గం స్పందన కరువు

నిరుపయోగంగా ఉన్న వాణిజ్య భవనం

ప్రజాశక్తి-హిందూపురం

పట్టణంలో పురపాలక సంఘం ఆధ్వర్యంలో నూతనంగా రూ.30కోట్లతో నిర్మాణం చేసిన వాణిజ్య సముదాయ భవనాలు అసాంఘిక కార్యక్రమాలకు నిలయంగా మారాయి. అటు పాలకులు... ఇటు అధికారులు వీటిని పట్టించుకోకపోవడంతో నిరుపయోగంగా మారాయి. ఆకతాయిలు అక్రమ మద్యం తీసుకొచ్చి అక్కడే సేవించడంతో పాటు వ్యభిచారం సైతం నిర్వహిస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. మున్సిపల్ ఆదాయాన్ని పెంచాల్సిన అధికారులు, పాలకులు వీటి గురించి ఏ మాత్రం పట్టించుకోవడం లేదు. నిర్మాణ పనులు పూర్తయ్యి మూడేళ్లు గడుస్తున్నప్పటికీ నేటికి వీటిని వినియోగంలోకి తీసుకురాకపోవడం వెనుక కారణం ఏమిటన్ని దానిపై అధికారులెవరూ నోరు మెదపడం లేదు. ఇందులో గదులు అద్దెకు తీసుకున్న వారు ఇష్టం వచ్చినట్లు గదులను పగలగొట్టి, షెట్టర్లను ఏర్పాటు చేసుకుంటున్నా అడ్డు చెప్పే వారు కరువయ్యారు.

పట్టణంలో వందేళ్ల క్రితం నిర్మించిన కూరగాయాల మార్కెట్ శిథిలావస్థకు చేరడం, వ్యాపారులు, కొనుగోలుదారులకు సరైన వసతులు లేకపోవడంతో అన్ని హంగులతో హిందూపురం పట్టణ నడిబొడ్డున రెండున్నర ఎకరాల్లో రూ.30 కోట్లు ఖర్చు చేసి పురపాలక సంఘ వాణిజ్య సముదాయ భవనాలను నిర్మించింది. ఈ నిర్మాణ పనులు పూర్తయ్యి మూడేళ్లు గడుస్తున్నా ఇవి వినియోగంలేకి రాలేదు. గత ప్రభుత్వ హయాంలో 2016 సంవత్సరంలో పాత మార్కెట్‌ను కూల్చి, దాని స్థానంలో రూ. 100 కోట్లతో సకల సౌకర్యాలతో మార్కెట్ నిర్మాణం చేయాలని ప్రణాళిక సిద్ధం చేశారు. అది కార్యరూపం దాల్చకపోవడంతో రూ.23 కోట్లతో నూతన నిర్మాణానికి చర్యలు చేపట్టారు. నిర్మాణ పనులకు అప్పటి చంద్రబాబు ప్రభుత్వం రూ.10 కోట్లు మంజూరు చేయగా, మరో రూ.3కోట్లు పురపాలక సంఘం, మిగిలిన సొమ్మును గదులు వ్యాపారులకు కేటాయించి, వారి నుంచి వచ్చే గుడ్ విల్‌ను వినియోగించాలని నిర్ణయించారు. మార్కెట్ ప్రాంతంలో ప్రార్థనా మందిరాలకు స్థలాలను ఇవ్వాల్సి రావడం, మరికొన్ని సమస్యలతో నిర్మాణ పనులు ఆలస్యమయ్యాయి. పూర్తి స్థాయిలో పనులు కాక పోయినప్పటికి 2019 ఎన్నికలు సమీపంచడంతో అప్పటి, ఇప్పటి ఎమ్మెల్యే బాలకృష్ణ మార్కెట్‌ను ప్రారంభించారు. అప్పటి నుంచి దాదాపు రెండు సంవత్సరాలు మార్కెట్ గురించి ఎవరూ పట్టించుకోలేదు. మున్సిపల్ కమిషనర్‌గా భాగ్యలక్ష్మి భాధ్యతలను స్వీకరించిన సమయంలో కాస్తా పనులు జరిగాయి. వెంకటేశ్వర రావు కమిషనర్‌గా భాధ్యతలను స్వీకరించిన అనంతరం ఆ సమయంలో ఎమ్మెల్సీగా ఉన్న ఇక్బాల్ సూచనల మేరకు మార్కెట్‌పై ప్రత్యేక దృష్టి సారించారు. అసంపూర్తిగా ఉన్న పనులను చకచక పూర్తి చేసి, బహిరంగ వేలం నిర్వహించి పురపాలిక ఆదాయాన్ని పెంచారు. ఇది జరిగి మూడేళ్లు అవుతున్నా మార్కెట్, వాణిజ్య భవనాల్లో బహిరంగ వేలం ద్వారా తీసుకున్న గదుల్లో ఇంకా వ్యాపారాలు ప్రారంభం కాలేదు. కొంత మంది రోడ్డు పక్కన తీసుకున్న వారు గదిలో కాకుండా వరండాలో వ్యాపారాలు చేయడం చేస్తున్నారు. లోపల గదుల్లో వ్యాపారాలు జరగక్క పోవడంతో వారందరూ అద్దె సైతం గిట్టు బాటు కావాడం లేదని వాటిని మూసివేశారు.

వాణిజ్య సముదాయంలో మద్యం తాగి పడేసిన ప్యాకెట్లు, బాటిళ్లు

మార్కెట్ స్వరూపం ఇదే

మార్కెట్‌ను ఎ, బి అనే రెండు బ్లాకులుగా రెండు లక్షల చదరపు మీటర్ల పార్కింగ్ స్థలంతో రెండు అంతస్తుల్లో 321 గదులతో నిర్మించారు. ప్రభుత్వాలు మారుతూ ఉండడం కూడా ఈ భవన సముదాయంపై పడుతోంది. మార్కెట్లో సౌకర్యాల కల్పనకు వ్యాపారుల నుంచి వచ్చిన నిధుల్లో రూ.7 కోట్లు వరకు ఇందుకోసం వెచ్చించారు. వ్యాపారం బాగా జరుగుతుందని, రెండు బ్లాకుల్లోని కింది అంతస్తులో ఉన్న 183 గదులను వ్యాపారులు ఏకంగా రూ.12 కోట్ల గుడ్ విల్ చెల్లించి తీసుకొన్నారు. వ్యాపారాల నిర్వహణకు అధికారులు చర్యలు తీసుకోకపోవడంతో వ్యాపారాలు లేక వారంతా లబోదిబోమంటున్నారు. తమ సొమ్ము వాపసు ఇవ్వాలని అధికారులు, నాయకులను కోరుతున్నారు. కింది అంతస్తులోనే వ్యాపారాలు జరక్కపోవడంతో పై అంతస్తులోని 138 గదులను తీసుకోవడానికి ఎవరూ ముందుకురాలేదు. వ్యాపారాలు లేకపోవడంతో నెల రోజుల్లోనే తీసుకున్న గదుల్లో వ్యాపారులను బంద్ చేశారు. రెండు సంవత్సరాలుగ మున్సిపాల్టీకి అద్దె చెల్లించలేదు.

మందుబాబులకు నిలయం

గదుల్లో ఎలాంటి వ్యాపారాలూ నిర్వహించకపోవడంతో అవి మందు బాబులు, అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారింది. అక్కడికెళ్లి ఆ ప్రాంతాన్ని పరిశీలిస్తే ఖాళీ మద్యం సీసాలు దర్శనమిస్తాయి. కోట్లాది రూపాయలు వెచ్చించి నిర్మించి భవన సముదాయం ఇలా అసాంఘిక కార్యక్రమాలకు అడ్డాగా మారడంపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి. భవన సముదాయంలో సౌకర్యాలు కల్పిస్తే షాపులు తెరవడానికి సిద్ధంగా ఉన్నామని వ్యాపారులు చెబుతున్నా వీరి మాటలను ఎవరూ పట్టించుకోవడం లేదు.

వినియోగంలోకి తెస్తాం

సంఘం శ్రీనివాసులు, కమిషనర్

నిరుపయోగంగా ఉన్న మార్కెట్‌ను అధికారులతో కలిసి పరిశీలన చేస్తాం. అందరిని సమన్వయం చేసుకుని గదులను వినియోగంలోకి తచ్చేందకు అన్ని చర్యలూ తీసుకుంటాం.

ప్రజాశక్తి
www.prajasakti.com

స్వెటర్లు అందజేస్తున్న నాయకులు

వృద్ధులకు స్వెట్టర్లు పంపిణీ

ప్రజాశక్తి - కదిరి టౌన్

కదిరి పట్టణంలోని దేవాలయాలు, బస్టాండు, రైల్వే స్టేషన్ తదితర ప్రాంతాలలో రోడ్డుపైన కాలం గడుపుతున్న అనాధ వృద్ధులకు యుటిఎఫ్ నాయకులు స్వెటర్లు పంపిణీ చేశారు. యుటిఎఫ్ నాయకులు ఆజం భాష, ఖాజా మహియుద్దీన్, షరీఫ్ సహకారంతో చలికాలంలో చలికి ఇబ్బంది పడుతున్న వారిని గుర్తించి స్వెటర్లను పంపిణీ చేశారు. ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ చేపట్టిన సామాజిక సేవలో భాగంగా ఈ కార్యక్రమం చేస్తున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

రెవెన్యూ సదస్సు

ప్రజాశక్తి - ముదిగుబ్బ

మండలంలోని గాండ్లవారి పల్లిలో గురువారం రెవెన్యూ సదస్సును నిర్వహించారు. ఎంపిపి గొడ్డు మర్రి ఆదినారాయణ యాదవ్ ముఖ్య అతిథిగా పాల్గొన్న ఈకార్యక్రమంలో ప్రజలు తమ సమస్యలను అర్జీల రూపంలో అధికారులను విన్నవించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ నారాయణ స్వామి , మండల రెవిన్యూ అధికారులు, సచివాలయం సిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

బాల్య వివాహాలపై అవగాహన

ప్రజాశక్తి - తాడిమర్రి

మండల పరిధిలోని చిల్ల కొండయ్య పల్లిలో గురువారం నిర్వహించిన సమావేశంలో బాల్యవివాహాలపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాలనువివరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచి చెలిరెడ్డిరామన్న, ఉపసర్పంచి పూలకుంట అశ్వర్థ, ఎఎన్ఎం రేష్మ, పంచాయతీ సెక్రెటరీ ధనుంజయ, గ్రామస్తులు పాల్గొన్నారు.

స్టాఫ్‌నర్స్ ఉద్యోగాలకు దరఖాస్తులు ఆహ్వానం

ప్రజాశక్తి - పుట్టపర్తి అర్బన్

స్టాఫ్ నర్స్ ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకోవాలని వైద్య ఆరోగ్యశాఖ కడప జోన్ ప్రాంతీయ సంచాలకులు డాక్టర్ బి. రామ గిడ్డయ్య తెలిపారు. గురువారం ఆయన పౌర సంబంధాల శాఖ ద్వారా ఒక ప్రకటన విడుదల చేశారు.కడప జోన్ పరిధిలోని సత్యసాయి జిల్లా, అనంతపురం, కడప, కర్నూలు జిల్లాల నుంచి అర్హులు దరఖాస్తు చేసుకోవచ్చున్నారు. 150 స్టాఫ్ నర్స్ ఉద్యోగాలకు సంబంధించి కాంట్రాక్టు ప్రతిపాదిక భర్తీ చేయుటకు అర్హులైన అభ్యర్థులు దరఖాస్తులు చేసుకోవాలన్నారు. దరఖాస్తు నమూనా ఇతర వివరాలను వెబ్‌సైట్‌లో ఉంచామనిఅభ్యర్థులు దరఖాస్తులు డౌన్ లోడ్ చేసుకొని ఈనెల 3 నుంచి 17 వ తేదీ సాయంత్రం లోపు దరఖాస్తులను వైద్యఆరోగ్య శాఖ కడప ప్రాంతీయ సంచాలకులకు అందజేయాలన్నారు. ఈ అవకాశాన్ని అర్హులైన వారు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

అవినీతి ఆరోపణలపై విచారణ

ప్రజాశక్తి- చిలమత్తూరు

మండలంలోని చాగలేరు,మొరసలపల్లి పంచాయతీలలో అవినీతి జరిగిందని విమర్శల నేపథ్యంలో డిఎల్‌పిఒ శివనారాయణరెడ్డి గురువారం విచారణ చేపట్టారు. ప్రాథమికంగా మొరసలపల్లి,చాగలేరు గ్రామపంచాయతీలను తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. సర్పంచులను పిలిపించి పలు వివరాలు అడిగి తెలుసుకున్నారు. కార్యదర్శి బంధువుల పేరిట బిల్లుల మంజూరు చేశారన్నాది అవాస్తవంగా తేల్చినట్లు తెలుస్తుంది.

పాఠశాలల యాజమాన్య కమిటీలకు శిక్షణ

ప్రజాశక్తి-సోమందేపల్లి

స్థానిక వెలుగు కార్యాలయంలో గురువారం పాఠశాలల యాజమాన్య కమిటీ సభ్యులు, ప్రధానోపాధ్యాయులకు ఒక రోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఇందులో 57 మంది హెచ్‌ఎంలు, 53 మంది ఎస్ఎంసి ఛైర్మన్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల కమిటీ విధులు, బాధ్యతలు, రైట్ ట ఎడ్యుకేషన్ యాక్ట్, బాలల హక్కులు, పోక్సో చట్టం, విద్య విలువలు, మొబైల్ ఫోన్, మత్తు పదార్థాల వల్ల కలిగే దుష్పరిణామాలు, అనర్థాలు, తదితర విషయాలపై శిక్షణ ఇచ్చారు. కార్యక్రమంలో ఎంఇఒ-2 ఆనంద్‌బాబు, రీసోర్స్ పర్సన్స్ బి.రామకృష్ణ, అశ్వర్థప్ప, జి.చంద్ర, ఉపాధ్యాయులు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

లేపాక్షి : స్థానిక ఎమ్మార్సీ కార్యాలయంలో మండల స్థాయి ఎస్ఎంసి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఎంఇఒ నాగరాజునాయక్ మాట్లాడుతూ ఈ శిక్షణను అందరూ ఉపయోగించుకోవాలన్నారు. బడిబయట పిల్లలను బడిలో చేర్చడం, బాల్యవివాహాలను అరికట్టడం, తదితర బాధ్యతలు తీసుకోవా లని సూచించారు. శిక్షణ పరిశీలకులు మాస్టర్ ట్రైనర్ పఠాన్‌ఖాన్ మాట్లాడుతూ ఎస్ఎంసి ఛైర్మన్ పదవిని ఓ బాధ్యతగా తీసుకొని పాఠశాల అభివృద్ధికి కృషి చేయాలన్నారు. పాఠశాలలో అవసరాలు తెలుసుకొని తీర్చడంతో పాటు బాలల హక్కులను కాపాడడానికి నిరంతరం కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో ఎంఇఒ-2 కుళ్లాయప్ప, ఆర్‌పిలు సురేష్‌బాబు, శ్రీనివాసులు, లక్ష్మీనారాయణ, ఉపాధ్యాయులు, ఎస్ఎంసి సభ్యులు పాల్గొన్నారు.

నంబులపూలకుంట :

మండలంలోని ఆయా పాఠశాలల యాజమాన్య కమిటీ సమావేశం మండల విద్యాశాఖ కార్యాలయంలో గురువారం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎంఇఒ గోపాల్ నాయక్ పలు సూచనలు చేశారు. తల్లిదండ్రులకు పాఠశాల సామూహిక భోజన కార్యక్రమంలో పాల్గొనాలని సూచించారు. పాఠశాల ప్రగతికి తల్లిదండ్రుల కమిటీ తనవంతు సహకారం అందజేయాలన్నారు. ఈ సమావేశంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, నామినేట్ చేయబడిన టీచర్లు, పాఠశాలల కమిటీల చైర్మన్లు పాల్గొన్నారు.

అనర్హుల పింఛన్ల ఏరివేతకు చర్యలు

ప్రజాశక్తి - పుట్టపర్తి అర్బన్

దీర్ఘకాలిక వ్యాధులతో మంచం పట్టి రూ.15వేల ఎన్టీఆర్ భరోసా పింఛన్ పొందుతున్న వారి ధ్రువీకరణ పత్రాలను నిశితంగా పరిశీలించాలని రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి ఎంటి కృష్ణ బాబు, సెర్ప్ సీఈవో వీర పాండ్యన్ తెలిపారు. రాజధాని నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లతో గురువారం విడియో కాన్ఫరెన్సు నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా నుంచి జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్, జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ హాజరయ్యారు. నకిలీ ధ్రువీకరణ పత్రాలతో అక్రమంగా పింఛన్లు పొందే వారిని తొలగించే ప్రక్రియను ప్రభుత్వం చేపట్టిందని కృష్ణబాబు తెలిపారు. అందులో భాగంగా పరిశీలన చేపడుతున్నామన్నారు. ఇందుకోసం వైద్యబృందాలను నియమిస్తామన్నారు. సదరన్ ద్వారా జారీ చేసిన ధ్రువీకరణ పత్రాలను నిశితంగా పరిశీలించాలన్నారు. పరిశీలన కొరకు ప్రభుత్వం రూపొందించిన ప్రత్యేక యాప్ లో వివరాలను నిక్షిప్తం చేయాలన్నారు. విషయాలపై లబ్ధిదారులకు అవగాహన కల్పించాలన్నారు. నకిలీ ధ్రువీకరణ పత్రాలు, ట్యాంపరింగ్ వంటి వాటిపై సమగ్ర నివేదిక ఇవ్వాల్సి ఉంటుందన్నారు. ప్రత్యేకంగా నియమించిన వైద్యబృందాలకు సహాయ సహకారాలు అందించడానికి సచివాలయాల డిజిటల్ అసిస్టెంట్లను నియమించాలన్నారు. వారి ద్వారా లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి విచారించాలన్నారు. అనర్హులుంటే వారి వివరాలను సంబంధిత వైద్యాధికారులు తక్షణమే యాప్‌లో నమోదు చేయాలన్నారు. వైద్యుల ధ్రువీకరణతో ధ్రువీకరణ పత్రాలు సైతం రద్దు అవుతాయన్నారు. సోమవారం నుంచి విచారణ ప్రక్రియ ప్రారంభించాలని, విచారణకు సంబంధించిన మార్గదర్శకాలు పంపుతామని అన్నారు. వందశాతం నిక్కచ్చిగా పరిశీలన, విచారణ ప్రక్రియ జరుగుతుందన్నారు. అనంతరం సంబంధిత జిల్లా అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. విచారణపై పలు సూచనలు చేశారు. జిల్లాలో ఇప్పటివరకు 1715 మంది దీర్ఘకాలిక వ్యాధులతో మంచం పట్టిన కేటగిరిలో రూ.15వేలు చొప్పున ప్రతి నెల పింఛను పొందుతున్నారని చెప్పారు. ప్రభుత్వ లక్ష్యం మేరకు విచారణ పకడ్బందీగా నిర్వహించాలన్నారు. వైద్య బృందాల పరిశీలన కొరకు సూక్ష్మ ప్రణాళిక, రూట్ మ్యాప్ సిద్ధం చేయాలని సంబంధిత అధికారులను ఆయన ఆదేశించారు. జిల్లా స్థాయిలో కమిటీ ఏర్పాటు చేస్తున్నామనిజిల్లా కలెక్టర్ అధ్యక్షతన డిఆర్‌డిఎ పీడీకన్వీనర్ గా, గవర్నమెంట్ మెడికల్ కాలేజ్ సూపరింటెండెంట్ మెంబర్‌గా , డిఎంహెచ్ఒ, డిసిహెచ్ఒ, జిల్లా లెప్రసీ ఆఫీసర్, డిపిఒ, జడ్పీ డిప్యూటీ సీఈవో, గ్రామ వార్డు సచివాలయ నోడల్ ఆఫీసర్, మున్సిపాలిటీ కమిషనర్లు, పోలీస్ డిపార్ట్‌మెంట్ ప్రతినిధులు మెంబర్లుగా ఉంటారని జిల్లా కలెక్టర్ తెలిపారు. మండల స్థాయిలో కూడా కమిటీలు ఏర్పాటు చేసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు, వైద్యుడు రోగి యొక్క వైకల్యాన్ని అంచనా వేస్తాడని తెలిపారు, గ్రామ, వార్డ్ సచివాలయ వారిగా నివేదిక సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీ డిప్యూటీ సీఈవో వెంకటసుబ్బయ్య, డిఆర్‌డిఎ పీడీ నరసయ్య, డిఎం హెచ్ఒ ఫిరోజ్ బేగం, డిసిహెచ్ఒ తిపేంద్ర నాయక్, డిపిఒ సమత, గ్రామ వార్డు సచివాలయాల నోడల్ ఆఫీసర్ సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విడియో కాన్ఫరెన్సులో పాల్గొన్న కలెక్టర్, జేసీ, తదితరులు

రాష్ట్ర స్థాయి పోటీల్లో ధర్మవరం విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి -ధర్మవరం రూరల్

ప్రతిభా విద్యార్థులతో ఉపాధ్యాయులు

రాష్ట్ర స్థాయిలో జరిగిన ఇంటర్ స్కూల్ స్టేట్ లెవెల్ బాస్కెట్‌బాల్ పోటీల్లో ధర్మవరం బాలికల జట్టు ప్రతిభ కనపర్చింది. ఈ పోటీల్లో టోర్నమెంట్ రన్నర్స్‌గా నిలిచిందని అనంతపురం ఉమ్మడి జిల్లా బాస్కెట్‌బాల్ అసోసియేషన్ అసోసియేట్ సెక్రటరీ శెట్టిపి జయచంద్రా రెడ్డి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత నెల 28, 29, 30 తేదీలలో చిత్తూరు నగరంలో జరిగిన టోర్నమెంట్లో ధర్మవరం, చిత్తూరు జిల్లాకు చెందిన బంగారుపాలెం జట్లు తలపడ్డాయన్నారు. హోరాహోరీగా జరిగిన ఫైనల్స్ లో బంగారుపాలెం జట్టు 36 పాయింట్లు, ధర్మవరం జట్టు 34 పాయింట్లు సాధించాయన్నారు. కేవలం రెండు పాయింట్లు తేడాతో ధర్మవరం జట్టు ఓటమి చెంది రన్నర్స్‌గా నిలిచిందని చెప్పారు. ఈ టోర్నమెంట్లో మొత్తం 22 జట్లు పాల్గొన్నాయని వివరించారు. రాష్ట్రస్థాయిలోనే ధర్మవరం బాలికల జట్టు ద్వితీయ స్థానంలో నిలవడం పట్ల జయచంద్ర రెడ్డి, ధర్మాంబ బాస్కెట్బాల్ అసోసియేషన్ అధ్యక్షులు మేడాపురం రామిరెడ్డి, సెక్రటరీ వాయల్పాడు ఇదయతుల్లా, కోచ్ సంజయ్, సీనియర్ క్రీడాకారులు, గురువారం రోజున ఉదయం స్థానిక బాస్కెట్‌బాల్ గ్రౌండ్లో బాలికలకు అభినందించారు.

నేడు మున్సిపల్ కార్మికుల సమస్యలపై ధర్నా

ప్రజాశక్తి - పుట్టపర్తి క్రైమ్

మున్సిపల్ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం మున్సిపల్ కార్యాలయం ముందు శుక్రవారం ధర్నా చేపడుతున్నట్లు సిఐటియు నాయకులు లక్ష్మీనారాయణ, పైపల్లి గంగాధర్ తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వం ఇచ్చిన జీవోలను అమలు చేయాలని, సమ్మె సందర్భంగా ప్రస్తుత ప్రభుత్వం ఇచ్చిన హామీల జీవోలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఇంజనీరింగ్ కార్మికులకు 36 జీవో ప్రకారం 26వేల రూపాయల వేతనం ఇవ్వాలని కార్మికులకు ఈఎస్ఐ, పీఎఫ్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. సమస్యల పరిష్కారం కోసం శుక్రవారం మున్సిపల్ కార్యాలయం ముందు చేపట్టబోయే ధర్నాలో పుడా, ఇంజనీరింగ్, మున్సిపల్ కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

యుటిఎఫ్ క్యాలెండర్, మోడల్ పేపర్లు ఆవిష్కరణ

ప్రజాశక్తి-సోమందేపల్లి

స్థానిక ఎమ్మార్సీ కార్యాలయంలో గురువారం యుటిఎఫ్ ఆధ్వర్యంలో 2025-క్యాలెండర్, డైరీలను ఆవిష్కరించారు. అనంతరం పదో తరగతి విద్యార్థుల కోసం యుటిఎఫ్ రూపొందించిన మోడల్ పేపర్లను విడుదల చేశారు. కార్యక్రమంలో యుటిఎఫ్ సభ్యులు రామకృష్ణ, అశ్వర్థ, సోమశేఖర్, సుబ్రమణ్యం, శ్రీధర్‌రావు, లక్ష్మానాయక్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మెరుగైన సేవలందించాలి : ఎస్పీ

ఎస్పీకి శుభాకాంక్షలు చెబుతున్న పోలీసు అధికారులు

ప్రజాశక్తి - పుట్టపర్తి రూరల్

కొత్త ఏడాదిలో పోలీస్ అధికారులు , సిబ్బంది మరింత ఉత్సాహంతో పనిచేసి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని జిల్లా ఎస్పీ వి.రత్న సూచించారు. గురువారం జిల్లా పోలీస్ కార్యాలయంలో అదనపు ఎస్పీ ,డీఎస్పీలు, సిఐలు, ఎస్ఐలు, జిల్లా పోలీస్ అన్ని శాఖల సిబ్బంది జిల్లా ఎస్పీ వి.రత్న ని కలిసి పూల బొకేలు అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఆమె పోలీస్ అధికారుల సమక్షంలో కేక్ కోసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం ఎస్పీ మాట్లాడుతూ నూతన సంవత్సరంలో నిర్దేశించుకున్న లక్ష్యాలను చేరుకోవాలని సూచించారు. కొత్త ఏడాదిలో మరింత ఉత్సాహంతో పని చేసి ప్రజలకు మెరుగైన సేవలు అందించి ప్రజల మన్ననలు పొందాలన్నారు. జిల్లాలో పూర్తిగా అసాంఘిక కార్యకలాపాలకు అడ్డుకట్ట వేయాలన్నారు. , చెకోపోస్టుల వద్ద మరింత నిఘా పెట్టాలని ఆదేశించారు. సైబర్ నేరాలు పూర్తిగా అరికట్టే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. అదేవిధంగా మత్తు పదార్థాల నియంత్రణపై పటిష్ట చర్యలు తీసుకోవాలని, విద్యార్థులు, ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. కొత్త ఏడాదిలో కొత్త ఆలోచనలతో ముందుకు నడిచి పోలీసు ప్రతిష్టను పెంచే విధంగా పనిచేయాలని ఎస్పీ సూచించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ ఆర్ల శ్రీనివాసులు, ఏవో సుజాత, డీఎస్పీలు విజయకుమార్, శివన్నారాయణ స్వామి, వెంకటేశ్వర్లు, శ్రీనివాసులు, ఎస్‌బి సిఐ బాలసుబ్రహ్మణ్యం రెడ్డి, డిసిఆర్‌బి సిఐ శ్రీనివాసులు, ఎస్‌బి ఎస్ఐ ప్రదీప్ కుమార్, ఎస్‌పి సిసి రాఘవేంద్ర , సూపరింటెండెంట్ సరస్వతి, ఆర్ఐలు మహమ్మద్ వలి , మహేష్ , సిఐలు, ఎస్ఐలు, డిపిఒ సిబ్బంది, ఏఆర్ జిల్లా పోలీస్ శాఖ సిబ్బంది, ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

అడవుల సంరక్షణ, బాల్య వివాహాల నివారణ అందరి బాధ్యత

ప్రజాశక్తి-సోమందేపల్లి

అడవుల సంరక్షణ, బాల్య వివాహాల నివారణ అందరి బాధ్యత అని సర్పంచి గంగాదేవి నరసిం హమూర్తి సూచించారు. స్థానిక మేజర్ పంచాయతీ కార్యాలయంలో గురువారం సర్పంచి అధ్యక్షతన 'అడవుల పరిరక్షణ-బాల్య వివాహాల నివారణ'పై గ్రామసభ నిర్వహించారు. సర్పంచి బాల్య వివాహాల వల్ల కలిగే నష్టాలను వివరించారు. తల్లిదండ్రులు పిల్లలను విద్యావంతులుగా తీర్చిదిద్దాలే కానీ భారం తగ్గుతుందన్న నెపంతో బాల్యవివాహాలను ప్రోత్సహించరాదన్నారు. సంబంధిత అధికారులు తల్లిదండ్రు లకు బాల్య వివాహాల వల్ల జరిగే అనర్థాలను తెలియజేసి అవగాహన కల్పించారు. అనంతరం కరపత్రాలు ఆవిష్కరించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు రామాంజనేయులు, మల్లికార్జున, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ధనాపురం విద్యార్థినికి రాష్ట్రస్థాయి అవార్డు

ప్రజాశక్తి - పరిగి

మండలంలోని ధనాపురం జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని రాష్ట్ర స్థాయి అవార్డుకు ఎంపికయ్యారు. ఇటీవల విజయవాడలో పోస్టర్ భారతీయ విజ్ఞాన మండలి అధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి కేశల్ పోటీల్లో జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని ఎన్ గ్రీష్మ ఉత్తమ ప్రతిభను కనపరిచింది. ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ బహుమతి , జ్ఞాపిక , ప్రశంసా పత్రాన్ని ధనాపురం విద్యార్థిని అందజేశారు. ధనాపురం జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు వరుసగా 3 సంవత్సరాలుగా రాష్ట్ర స్థాయి కౌశల్ పోస్టర్ , క్విజ్ పోటీలలో పాల్గొని విజేతగా నిలిచిన గ్రీష్మను, గైడ్ టిచరుగా వ్యవహరించిన సైన్స్ ఉపాధ్యాయిని సుకన్యను పాఠశాల ప్రధానోపాధ్యాయిని జ్యోతిర్మయి ఉపాధ్యాయులు, తదితరులు అభినందించారు

నేడు టిడిపి విస్తృతస్థాయి సమావేశం

ప్రజాశక్తి - కదిరి టౌన్

తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశం శుక్రవారం పట్టణంలోని పివిఆర్ కళ్యాణ మండపంలో ఏర్పాటు చేస్తున్నట్లు ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ తెలిపారు. గురువారం స్థానిక ఎమ్మెల్యే కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ విస్తృత స్థాయి సమావేశంపై పలు అంశాలను వివరించారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన ఆరు మాసాలలో చేసిన అభివృద్ధిపై ఈసమావేశంలో చర్చ ఉంటుందన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న మండల, గ్రామ స్థాయి టిడిపి కార్యకర్తలు, బూత్ స్థాయి, మండల స్థాయి నాయకులు, టిడిపి ప్రజాప్రతినిధులు ఎంపీటీసీలు, జడ్పీటీసీలు, నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న టిడిపి నాయకులు హాజరుకావాలని కోరారు. త్వరలో భర్తీ చేయబోయే నామినేటెడ్ పోస్టులపై కూడా ఈ సమావేశంలో చర్చ జరగనున్నట్లు ఆయన తెలిపారు.

దళితుల సమస్యలు పరిష్కరించాలని వినతి

ప్రజాశక్తి - పుట్టపర్తి అర్బన్

జిల్లాలో దళితులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలంటూ రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ బేకరీ గంగాధర్ కోరారు. ఈ మేరకు ఆయన గురువారం కలెక్టర్‌ను, ఎస్పీని కలిసి నూతన సంవత్సర శు భాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో పలు దళిత కాలనీలకు శ్మశానం లేదని, రహదారులు, తాగునీరుతదితర మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరారు.

పెద్దిరెడ్డిని కలిసిన మున్సిపల్ ఛైర్మన్

ప్రజాశక్తి-హిందూపురం

మాజీ మంత్రి, ఉమ్మడి అనంతపురం జిల్లా కోఆర్డినేటర్ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని హిందూపురం మున్సిపల్ ఛైర్మన్ బలరామిరెడ్డి కలిశారు. గురువారం తిరుపతిలో రామచంద్రారెడ్డితో పాటు రాజంపేట పార్లమెంటు సభ్యులు మిథున్ రెడ్డిని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు ఈసందర్భగా పలుఅంశాలపై పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డితో చర్చించారు.

దేశవ్యాప్త సమ్మెకు యుటియుసి మద్దతు

ప్రజాశక్తి-హిందూపురం

విద్యుత్ సంస్థ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా చేపట్టిన దేశవ్యాప్త సమ్మెకు యుటియుసి సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నట్లు ఆ సంఘం రాష్ట్ర కార్యదర్శి ఏ.శ్రీనివాసులు తెలిపారు. ఈ సందర్భంగా గురువారం జరిగిన కార్యక్రమంలో ఏ. శ్రీనివాసులు మాట్లాడుతూ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా చేపడుతున్న దేశవ్యాప్త సమ్మెకు తమ సంస్థ సంపూర్ణ మద్దతు తెలియజేస్తున్నట్లు తెలిపారు.

పోలీసులే న్యాయ నిర్ణేతలు కావాలి : ఎమ్మెల్యే

పుట్టపర్తి రూరల్ : న్యాయం కోసం వచ్చే ప్రజల పక్షాన పోలీసులు నిలబడి వారే న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించాలని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ఎసూచించారు. నూతన సంవత్సర వేడుకలు సందర్భంగా అనంతపురంలోని పల్లెనివాసంలో ఉన్న ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డిని జిల్లా అదనపు ఎస్పీ అర్ల శ్రీనివాసులు తోపాటు డిఎస్పీ విజయకుమార్ సిఐ లు, ఎస్ఐ లు ,పోలీసులు , ప్రభుత్వ అధికారులు మర్యాదపూర్వకంగా కలిసారు.

మెరుగైన వైద్య సేవలు అందించాలి

ప్రజాశక్తి-హిందూపురం

రోగులతో మాట్లాడుతున్న జిల్లా వైద్యాధికారి

ప్రభుత్వాసుపత్రులకు వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలను అందించాలని వైద్యులకు, వైద్య ఆరోగ్య సిబ్బందికి అదనపు జిల్లా వైద్యాధికారి మంజువాణి సూచించారు. గురువారం మండల పరిధిలోని బేవినహళ్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆమె తనిఖీ చేశారు. ఆసుపత్రి లో పనిచేస్తున్న వైద్యులు, సిబ్బంది పనితీరు తదితర అంశాలపై ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో వైద్యులు షీఫా సుల్తానా, జయంత్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి క్యాలెండర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-గుడిబండ

ప్రజాశక్తి క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న నాయకులు

టిడిపి సీనియర్ నాయకులు శివకుమార్ ఇంటి ఆవరణలో గురువారం న్యాయవాది శివకుమార్, అలాగే జిల్లా వీరశైవ లింగాయత్ అధ్యక్షులు దుర్గేష్ ప్రజాశక్తి క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. వారు మాట్లాడుతూ ప్రజాశక్తి కార్మికులు, కర్షకులు, అన్ని వర్గాల ప్రజలకు అండగా నిలుస్తూ నిజాలను నిర్భయంగా వెలికితీస్తూ ప్రజలు, పాఠకుల మన్ననలు పొందుతుందన్నారు. కార్యక్రమంలో ఆయకట్టు చెరువు సాగు నీటి సంఘం అధ్యక్షులు నిరంజన్, టిడిపి నాయకులు జనార్ధన్, నాగరాజు, రమేష్, తిమ్మప్ప, బి.నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు

ప్రజాశక్తి - తాడిమర్రి

మండల పరిధిలోని కునుకుంట్ల సబ్ స్టేషన్ వద్ద గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు గాయపడ్డారు. చిల్ల కొండయ్య పల్లి గ్రామానికి చెందిన దాసగానపల్లి నాగేంద్ర, దాశగానపల్లి ఎలిసా పని నిమిత్తం తాడిమర్రికి ద్విచక్రవాహనంలో వెళుతుండగా రోడ్డుమీద ఉన్న గుంతను తప్పించబోయి చెట్టును ఢీకొన్నారు. ఈ ప్రమాదంలో నాగేంద్ర, ఎలిసా ఇద్దరూ గాయపడ్డారు. వీరిని చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు.

9న ధర్మవరంలో మెగా జాబ్‌మేళా

ప్రజాశక్తి - ధర్మవరం టౌన్

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఈనెల 9న ధర్మవరంలోని సిబిఎన్ కళ్యాణ మండపంలో దాదాపు 90 కంపెనీలతో మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ తెలిపారు. ఈ మేరకు ఆయన గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ జాబ్‌మేళాను నిరుద్యోగ యువతీ , యువకులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ మెగా జాబ్ మేళాలో బహుళ జాతీయ 90 కంపెనీలు పాల్గొంటున్నాయని చెప్పారు. ఈ మెగా జాబ్ మేళాకు హాజరు అయ్యే నిరుద్యోగ యువతీ,యువకులు విద్యార్హతలు పదవ తరగతి, ఇంటర్, ఐటిఐ, డిప్లొమా, బి. ఫార్మసీ ఫార్మసీ, నర్సింగ్. ఏదైనా డిగ్రీ, పీజీ చదివిన వారు అయి ఉండాలన్నారు. 18 సంవత్సరాల నుంచి 35 సంవత్సరాల వయసు కలిగిన అభ్యర్థులు అర్హులని చెప్పారు. ఈమెగా జాబ్ మేళా లో ఎంపికైన వారికి నెలకి రూ. 10 వేల నుండి రూ. 50 వేల వరకు వేతనం ఉంటుందన్నారు. ఇంటర్వ్యూలకు హాజరు అయ్యే అభ్యర్థులు ఖచ్చితంగా విద్యార్హత పత్రాలు జిరాక్స్,ఆధార్ కార్డ్,రెండు ఫోటోలతో రావాలని సూచించారు.

క్రీడాకారుడికి అభినందన

ప్రజాశక్తి - బత్తలపల్లి

స్కూల్ గేమ్స్ అండర్-14 క్రికెట్ పోటీలలో అనంతపురం జట్టులో పాల్గొన్న మండలానికి చెందిన క్రీడాకారునికి అభినందనలు వెల్లువెత్తాయి. గురువారం మండలంలోని రామాపురం ఉన్నత పాఠశాలలో అభినందన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వెంకటనాయుడు. పీఈటీ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ కోనసీమ జిల్లా అమలాపురంలో జరిగిన స్కూల్ గేమ్స్ అండర్-14 రాష్ట్రస్థాయి క్రికెట్ పోటీలలో రామాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న విద్యార్థి యోగానంద జిల్లా జట్టు తరపున పాల్గొన్నాడన్నారు. ఈ పోటీలలో అనంతపురం జట్టు రన్నర్స్‌గా నిలిచిందన్నారు. ఈ పోటీలలో పాల్గొన్న క్రీడాకారునికి తోటి విద్యార్థులు, ఉపాధ్యాయులు, గ్రామస్తులు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి తండ్రి సూర్యనారాయణ, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

మధ్యంతర భృతిని ప్రకటించండి : ఎస్‌టియు

ప్రజాశక్తి-నంబులపూలకుంట

ఉద్యోగ, ఉపాధ్యాయులకు చెల్లించాల్సిన డీఏలు, 30 శాతం మధ్యంతర భృతిని వెంటనే ప్రకటించాలని ఎస్‌టియు జిల్లా అధ్యక్షులు హరి ప్రసాద్ రెడ్డి డిమాండ్ చేశారు. గురుఆరం స్థానిక మండల వనరుల కేంద్రం నందు మండల విద్యాశాఖ అధికారులు గోపాల్ నాయక్, సుబ్బిరెడ్డి చేతుల మీదుగా ఎస్‌టియు డైరీ, క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా హరి ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల ముందు కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు ప్రభుత్వ ఉద్యోగులందరికీ పెండింగ్లో ఉన్న డిఏలను, ఐఆర్ ను ప్రకటించాలని కోరారు. అలాగే గత ప్రభుత్వం నియమించిన 12వ పిఆర్సి కమిషనర్ రాజీనామా చేసినందున వెంటనే పిఆర్సి కమిషన్ నియమించి, నిర్ణీత కాలపరిమితి లోపు నివేదిక తెప్పించుకుని, వీలైనంత త్వరగా 12వ పిఆర్సి అమలు చేయాలని డిమాండ్ చేశారు. పెరిగిన ధరల సూచికకు అనుగుణంగా డి ఎ లను, పి ఆర్ సి ని ప్రకటించి ఉద్యోగులకు ఉపశమనం కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా ఆర్థిక కార్యదర్శి జవహర్, గౌరవాధ్యక్షులు రామాంజులు యాదవ్, మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రామాంజనేయులు, వీర మహేశ్వర, ఆర్థిక కార్యదర్శి ధనుంజయ రెడ్డి, జిల్లా కౌన్సిలర్లు వెంకటేశ్వర్లు రమణా నాయక్, చిట్టెమ్మ తదితరులు పాల్గొన్నారు.

వంట సామగ్రి అందజేత

ప్రజాశక్తి - ధర్మవరం టౌన్

పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం కోసం మాజీ ఎమ్మెల్యే పల్లెం వెంకటేష్ కుమారుడు పల్లెం జనార్ధన్, వారి కుటుంబ సభ్యులు వంట సామాగ్రి, ప్లేట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ వై. ప్రశాంతి ,ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

అర్హులందరికీ 'ఉపాధి'

ప్రజాశక్తి-నంబులపూలకుంట

అడిగిన ప్రతి కూలికి ఉపాధి హామీ పథకంలో పని కల్పించాల్సిన బాధ్యత క్షేత్ర సహాయకులదేనని ఏపీవో చంద్ర శేఖర్ తెలిపారు. గురువారం మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఉపాధి హామీ పథకం పనితీరుపై క్షేత్ర సహాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామీణ ప్రాంతంల్లోని ప్రతి ఒక్కరికి పని కల్పించాలన్నారు. ఫీల్డ్ అసిస్టెంట్లు, టెక్నికల్ అసిస్టెంట్లు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఈసి రమేష్, టెక్నికల్ అసిస్టెంట్లు వర కుమార్, అంజనప్ప, శరత్, క్షేత్ర సహాయకులు లక్ష్మయ్య, మహేంద్ర, ఆంజనేయులు, జయచంద్ర తదితరులు పాల్గొన్నారు.

ఇళ్ల స్థలాలు ఆక్రమిస్తే చర్యలు

ప్రజాశక్తి - కొత్తచెరువు

మండలకేంద్రంలో ధర్మవరం రోడ్డులోఉన్న జగనన్న కాలనీలో 384 సర్వే నెంబర్‌లోనిఖాళీగా ఉన్న ఇళ్ల స్థలాలను ఆక్రమించుకొని నిర్మాణాలు చేపడితే చర్యలు తప్పవని తహశీల్దార్ నీలకంఠారెడ్డి హెచ్చరించారు. ఈ కాలనీలో ఖాళీగా ఉన్న ఇళ్ల స్థలాలను ఆక్రమించుకోవడానికి ప్రయత్నిస్తే కఠిన చర్యలు తప్పమన్నారు. ఇళ్ల పట్టాలు ఇచ్చినా వాటిని మరొకరు ఆక్రమించుకొని ఇళ్ల నిర్మాణాలు చేపడుతున్నారన్నారు. ఇలాంటి వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కాలనీలో ఉన్న ఇళ్ల పట్టాల వివాదంపై పుట్టపర్తి ఆర్డీవో సువర్ణ విచారణకు ఒక బృందాన్ని ఏర్పాటు చేసిందని చెప్పారు. ఈ దర్యాప్తు పూర్తి అయ్యేంతవరకు ఎవరూ ఇళ్ల నిర్మాణాలు చేపట్టరాదన్నారు.

4న కదిరి ఎమ్మెల్యేకు సన్మానం

ప్రజాశక్తి - ధర్మవరం టౌన్

పట్టణంలోని శివానగర్లో గల శివాలయం ఆలయ ఆవరణంలో ఈనెల 4వ తేదీన నిర్వహించబడేకదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ సన్మాన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ధర్మవరం పట్టణ చేనేత కులాల ఐక్యవేదిక నాయకురాలు సంకారపు జయశ్రీ తెలిపారు. ఈ సందర్భంగా వారు శివానగర్ లో నిర్వహించబడే సన్మాన కార్యక్రమం సభను చేనేత కులాల ఐక్యవేదిక నాయకులతో కలసి పరిశీలించారు. అనంతరం కరపత్రాలను విడుదల చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 4న నిర్వహించబడే ఈ భారీ కార్యక్రమానికి చేనేత కులాలకు చెందిన వారందరూ కుటుంబ సమేతంగా హాజరై జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు గడ్డం పార్థసారథి, గడ్డం శ్రీనివాసులు, పరిసే సుధాకర్, ఉక్కిసల గోవిందు, గుండా పుల్లయ్య, బీరే గోపాల్, బీరే కేశవ, నీలూరి శ్రీనివాసులు, గుద్దుటి రాము, పోలా ప్రభాకర్, పోలా వెంకటనారాయణ, దాసరి రంగయ్య, హేమంత్ కుమార్ పాల్గొన్నారు

4 నుంచి ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం

ప్రజాశక్తి - కొత్తచెరువు రూరల్

ప్రభుత్వ ఆదేశాల మేరకు శ్రీ సత్య సాయి జిల్లాలోని 21 ప్రభుత్వ జూనియర్ కళాశాలల విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం ఈనెల 4 నుండి అమలు చేయనున్నట్లు అధికారుల నుండి ఆదేశాలు అందాయని డిఇఒ కిష్టప్ప తెలిపారు. ఇందులో భాగంగా 21 ప్రభుత్వ కళాశాలలకు అనుబంధంగా 21 జిల్లా పరిషత్ పాఠశాలలను అనుసంధానించి ఆయా పాఠశాల ఆవరణలలో 6220 మంది ప్రభుత్వ జూనియర్ కళాశాలల విద్యార్థులకు మధ్యాహ్న భోజనం పాఠశాల విద్యా మెనూను పాటిస్తూ అందజేయనున్నామన్నారు.